భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో జ్వరపీడితులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాచలం, సెప్టెంబర్ 18: భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏజెన్సీ వ్యాప్తంగా విషజ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది సమయాన్ని పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీ హబ్ ద్వారా విషజ్వరాల పరీక్ష నిర్వహించి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట డీసీహెచ్ఎస్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణ, ఇతర వైద్యులు ఉన్నారు.

మార్చురీ గది మరమ్మతులకు ప్రతిపాదనలు పంపండి

సారపాక, సెప్టెంబర్ 18: బూర్గంపహాడ్ కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో శవాల గది శిథిలం కావడంతో మూడు నెలలుగా శవ పరీక్షలు నిలిచిపోయాయి. అయితే ఈ విషయంపై ఇటీవల ఆసుపత్రి సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావు కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు నివేదించారు. ఆ సమయంలో 'నమస్తే' శవపరీక్షలు నిలిచిపోయాయని, భవనం శిథిలమైందని కథనం కూడా ప్రచురించింది. తాజాగా గురువారం కలెక్టర్ సీహెచ్‌సీ శవాలగదిని పరిశీలించారు. పూర్తిగా శిథిలం కావడంతో మరమ్మతులకు సంబంధించి వెంటనే డిపార్ట్‌మెంట్ ఏఈని పిలిపించి ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు పంపాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.

మోడల్ బస్టాండ్ నిర్మాణ స్థల పరిశీలన

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 18: జిల్లాలో వినూత్నంగా బాంబ్ మోడల్ బస్ స్టేషన్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇల్లెందు క్రాస్‌రోడ్, హరిత హోటల్ సైట్, కొత్తగూడెం బస్టాండ్ పరిసరాలను కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం పరిశీలించారు. బస్టాండ్‌ను తనిఖీ చేశారు. బస్టాండ్ ప్లాట్‌ఫారంపై సమస్యలను ప్రయాణికుల నుంచి తెలుసుకున్నారు. బిల్డింగ్‌పై స్లాబ్ పెచ్చులను పరిశీలించారు. బస్టాండ్ లోపలి క్యాంటీన్‌ను టెండర్ ద్వారా మహిళా శక్తికి కేటాయిస్తామన్నారు. బస్టాండ్ సమస్యల పరిష్కారానికి, సదుపాయాల ఏర్పాటుకు వారం లోపు నివేదిక సిద్ధం చేయాలని డిపో మేనేజర్ దేవేందర్‌గౌడ్‌ను ఆదేశించారు.

బెదిరింపుల కేసులో తొమ్మిదిమందిపై అట్రాసిటీ కేసు

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 18: భర్త మరణించి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఓ మహిళను.. ఆమె భర్త చేసిన అప్పు చెల్లించాలంటూ బెదిరించి కులం పేరుతో దూషించిన ఆరుగురిపైనా, బలవంతంగా సంతకం చేయించి మరో ముగ్గురు వితేకరులపైనా స్థానిక పోలీసు స్టేషన్‌లో బుధవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని రాజీవ్‌గాంధీనగర్‌కి చెందిన మర్రి సురేశ్ అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. అతడికి రజిత అనే భార్య ఉంది. అయితే, సురేశ్ మరణించకముందు అదే ప్రాంతానికి చెందిన చింతా గాయత్రి, రాము వద్ద అతడు అప్పు రూ.లక్ష అప్పు తీసుకున్నాడు. అతడు మరణించాక గాయత్రి, రాము వచ్చి రజితను అడగడంతో నెలకు రూ.5 వేల చొప్పున ఆమె అప్పు చెల్లిస్తూ వస్తోంది. అయితే, భర్త మరణం కారణంగా కొంతకాలంగా ఇల్లు గడవడం కష్టం కావడంతో అప్పు చెల్లించడం రజితకు కొంత ఆలస్యమైంది. ఈ క్రమంలో గాయత్రి, రాము వచ్చి రజిత ఇంట్లోని బైకును అప్పు కింద తీసుకెళ్లారు. మళ్లీ ఈ నెల 15న గాయత్రి, రాముతోపాటు అదే ప్రాంతానికి బర్ల స్వరూప, ఉజ్వల గాయత్రి, బూర్ల సతీశ్, గురజాల గోపి కలిసి రజిత ఇంటికి వచ్చారు. అప్పు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఇంట్లోని సామాన్లను పడేశారు. కులం పేరుతోనూ దూషించారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు రజిత వెళ్తోంది. అయితే, విలేకరులుగా చెప్పుకునే లెనిన్, రామారావు, పాపారావు ముగ్గురు కలిసి.. అంబేద్కర్ సెంటర్ వద్ద ఆమెను కూర్చోబెట్టారు. అప్పును అంగీకరింపజేస్తూ ఆమెతో బలవంతంగా సంతకం చేయించారు. కాగా, బాధితురాలి ఫిర్యాదు మేరకు డీఎస్పీ రవీందర్ రెడ్డి విచారణ నిర్వహించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.

అక్రమార్కుల మాటలు నమ్మొద్దు

అవినీతి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో సింగరేణి సీఎండీ బలరాం

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 18 : అన్ని అంశాల్లో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తున్న సింగరేణి సంస్థలో కొందరు అక్రమార్కులు అమాయకులైన కార్మికులను మోసం చేస్తున్నట్లు తెలుస్తోందని, అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని సింగరేణి సీఎండీ బలరాం హెచ్చరించారు. సింగరేణి భవన్ నుంచి బుధవారం విజిలెన్స్ శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడికల్ బోర్డు పేరిట అక్రమాలకు తావు లేకుండా అవినీతి నిరోధక శాఖ, నేర దర్యాప్తు సంస్థలతో సమగ్ర దర్యాప్తు చేయించామని, ఆ నివేదిక ఆధారంగా దళారులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మెడికల్ బోర్డు సహా కంపెనీకి నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్న ఉద్యోగులు, ఇతరుల సమాచారాన్ని కంపెనీ విజిలెన్స్ విభాగానికి 9491144104 నంబర్‌లో లేదా మెయిల్‌కు ఆధారాలతో పంపించాలని, కచ్చితమైన సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, వారికి రూ.10 వేల ప్రోత్సాహక బహుమతి కూడా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కారుణ్య ఉద్యోగ నియామక ప్రక్రియలో సింగరేణి ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు తేలితే వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. సింగరేణిలో 272 ఎక్స్‌టర్నల్ పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ జాబితా విడుదల చేశామని, త్వరలోనే 327 పోస్టుల ఫలితాలు కూడా విడుదల చేస్తామన్నారు. సింగరేణి ఆస్తులు, క్వార్టర్ల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. వీసీలో కొత్తగూడెం నుంచి విజిలెన్స్ జీఎం ప్రసాదరావు, అధికారులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామాలయ ప్రధాన అర్చకుడు, అతడి దత్తపుత్రుడు సస్పెన్షన్

భద్రాచలం, సెప్టెంబర్ 18: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థాన ప్రధాన అర్చకుడు పొడిచేటి సీతారామానుజాచార్యులు, అతడి దత్తపుత్రుడు పీటీవీ సీతారాంలను ఆలయ ఈవో రమాదేవి సస్పెండ్ చేశారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ నుంచి అందిన ఉత్తర్వుల మేరకు బుధవారం ఈ నిర్ణయం తీసుకున్నారు. సీతారామానుజాచార్యుల కోడలి ఫిర్యాదు మేరకు సీతారామానుజాచార్యులు, సీతారాంలపై ఏపీలోని తాడేపల్లిగూడెం పోలీసుస్టేషన్‌లో ఆగస్టు 14న కేసు నమోదైంది. దీంతో దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆ ఇద్దరినీ సస్పెండ్ చేస్తున్నట్లు ఈవో తెలిపారు.

కారణాలివే..

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సీతారామానుజాచార్యులు.. తన కోడలిపై (అతడి దత్త పుత్రుడు సీతారాం భార్యపై) లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే వివాదం వెలుగులోకి వచ్చింది. ఈ వేధింపులపై అతడి కోడలు తన స్వగ్రామమైన తాడేపల్లిగూడెంలో అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అందులో కీలకమైన సీతారాంతోపాటు అతడి తండ్రి సీతారామానుజాచార్యులపై కేసు నమోదైంది. ఈ విషయం భద్రాద్రి ఆలయ అధికారులకు తెలియడంతో అప్పట్లో ఈవో చెరో షోకాజ్ నోటీసు, మెమో ఇచ్చి వివరణ అడిగారు. ఇదిగాక మరో అంశంలోనూ తండ్రీకొడుకుల పాత్ర ఉన్నట్లు తేలింది. ఖగోళయాత్రలో భద్రాద్రి రామాలయం పేరుతో అమెరికాలో భక్తుల నుంచి ప్రైవేటు నిర్వాహకులు విరాళాలు వసూలు చేశారు. అదే ఖగోళయాత్రలో ఈ తండ్రీకొడుకులు ఉన్నప్పటికీ విరాళాల విషయం గురించి భద్రాద్రి ఆలయ అధికారులకు సమాచారం ఇవ్వలేదు. ఈ అంశంలోనూ వీరిద్దరికీ ఈవో చెరో షోకాజ్ నోటీసు ఇచ్చారు. ఈ మొత్తం వ్యవహారంపై దేవాదాయశాఖ కమిషనర్‌కు ఈవో నివేదిక పంపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీరిద్దరిపై సస్పెన్షన్ వేటుపడినట్లు తెలుస్తోంది.

న్యాయబద్ధంగానే ఆలయ నిర్మాణం

భద్రాద్రి శ్రీరామ టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ ప్రధానార్చకుడు పద్మనాభాచార్యులు

భద్రాచలం, సెప్టెంబర్ 18 : న్యాయబద్ధంగానే ఆలయ నిర్మాణం చేపడుతున్నామని, ఇందుకోసం అందరం కలిసికట్టుగా పని చేస్తున్నామని, భద్రాద్రి శ్రీరామ టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ పేరుతో విరాళాలు సేకరించామనడం అవాస్తవమని భద్రాద్రి శ్రీరామ టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ ప్రధానార్చకులు పద్మనాభాచార్యులు ఖండించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఆలయ అధికారులు మాపై చేస్తున్న ఆరోపణలు నిజం కాదని, ఒక మంచి ఉద్దేశంతో ఈ పేరు పెట్టి ఆలయం నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఆలయం నిర్మిస్తున్న నాటి నుంచి భద్రాద్రి ఆలయ అధికారుల అనుమతితో పూజలన్నీ ఇక్కడే చేసి విగ్రహాలను తీసుకెళ్లి అమెరికాలోని అట్లాంటా ఆలయంలో ప్రతిష్ఠించామని తెలిపారు. తొమ్మిదేళ్ల నుంచి ఎలాంటి అభ్యంతరం చెప్పని ఆలయ అధికారులు ఇప్పుడు మా ఆలయం పేరును వాడి యూఎస్ఏలో విరాళాలు సేకరిస్తున్నారని ఆరోపించడం సరికాదన్నారు.

21 నుంచి మావోయిస్టు పార్టీ వారోత్సవాలు

మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖ విడుదల

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 18 : సీపీఐ(మావోయిస్టు) పార్టీ ఏర్పడి రెండు దశాబ్దాలు కావొస్తున్న నేపథ్యంలో ఈ నెల 21వ తేదీ నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించాలని రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిస్తూ మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో బుధవారం సోషల్ మీడియాలో ఒక లేఖ విడుదలైంది. సీపీఐ(మావోయిస్టు) పార్టీ ఏర్పడి సెప్టెంబర్ 21 నాటికి 20 ఏళ్లు పూర్తి కావొస్తున్న సందర్భంగా ప్రజా యుద్ధంలో విరోచితంగా పోరాడుతున్న ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం కమాండర్లు, యోధులు, పార్టీ శ్రేణులు, ఆర్పీసీలు, జైళ్లలో మొక్కవోని దీక్షతో ఎర్ర పతాకాలు ఎత్తిపడుతున్న సహచరులకు, లక్షలాది మంది విప్లవ ప్రజానీకానికి, నూతన సమాజాన్ని కోరుకుంటున్న ప్రజాస్వామికవాదులు, ప్రగతిశీల శక్తులకు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసింది. 2023 డిసెంబర్‌లో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలలు గడవక ముందే 10 మంది మావోయిస్టు నాయకులను పొట్టన పెట్టుకున్నదని పేర్కొంది. పౌర ప్రజాస్వామిక హక్కులను రక్షించడం కోసం సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా వ్యతిరేక ఉద్యమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని లేఖలో పేర్కొంది.



HILARIOUS RIOT
U/A
నేడే చూడండి
RITESH RANA'S SEQUEL
PRODUCED BY CHIRANJEEVI (CHERRY), HEMALATHA PEDAMALLU
A KAMALA BHAIRAVA MUSICAL
MYTHRI THEATRES
కిమల్
70 ఎంఎం ఏ/సి - బాలానగర్ 11.40,2.50,7.00,10.15
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond
సంధ్య 35 - ఆర్‌టిసిక్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.015,6.15,9.15
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.40,6.30,9.40
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రల్‌మాల్- పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్- ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి
INOX బనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్- కాచిగూడ
INOX పద్మనాక్షి మాల్ - కూడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
PRISM మాల్-గచ్చిబౌలి
AMR ఎఎంఆర్- మౌలాలి
MOVIETIME ప్లాటినమ్- అమీర్‌పేట
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL- మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎస్.ఎల్- ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిఏల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి
లక్ష్మీనరసింహా- మియాపూర్
పీవీపీ స్క్వేర్ -ఉప్పల్
పివిఆర్ - సికింద్రాబాద్
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ASIAN ఎంక్యూబ్- అత్తాపూర్
ASIAN పీవీపీ మార్ట్ - ఆర్.సి.పురం
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
PRASADS ప్రసాద్- ఎన్.టి.ఆర్.గార్డెన్స్
జెపి ఎ/సి - చందానగర్
అపర్ణ - నల్లగండ్ల
ఎ.జె.ఆర్ - నారపల్లి
షా ఎ/సి- చింతల్
GPR జీపిఆర్-కూకట్‌పల్లి
లక్ష్మీకళ - మూసాపేట్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
ప్రశాంత్ - సికింద్రాబాద్
శ్రీరాములు - మూసాపేట్
తారకరామ - కాచిగూడ
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
వెంకటరమణ కాంప్లెక్స్ - కాచిగూడ
రామకృష్ణ 70 - అబిడ్స్
విజేత ఎ/సి